Q. Booklet Code **B**

13 T

# సంగ్రహణాత్మక మూల్యాంకనం -1 - 2017 - 2018

## ప్రథమ భాష - తెలుగు

**తరగతి : 8 ]** (గరిష్ఠ మార్కులు : 80) **[ సమయం : 2.45 ని॥లు**

సూచనలు :
1. ప్రశ్నపత్రం బుక్‌లెట్‌గా ఇవ్వబడుతుంది.
2. అన్ని ప్రశ్నలు బహుళైచ్ఛికముగా ఉంటాయి.
3. అన్ని ప్రశ్నలకు జవాబులు OMR పత్రంనందు (బ్లూ / బ్లాక్) పెన్‌తో గుర్తించాలి.
4. ప్రశ్నకు సరైన సమాధానాన్ని గుర్తించిన తర్వాత OMR నందు ప్రశ్న సంఖ్య ఎదురుగా ఉన్న సరైన వృత్తాన్ని పెన్నుతో పూర్తిగా నింపాలి.
   1వ ప్రశ్నకు జవాబు 3 అయితే ఇలా పూర్తిగా నింపాలి ① ② ● ④
5. వృత్తంలో ×, √ ఇటువంటి గుర్తులతో నింపినచో జవాబు పత్రం మూల్యాంకనం చేయబడదు.
6. ఒకే ప్రశ్నకు ఒకటి కంటె ఎక్కువ జవాబు నింపినా దిద్దినా OMR పత్రం మూల్యాంకనం చేయబడదు.
7. నిర్ణీత కాలవ్యవధిలో జవాబులు పూర్తి చేసి OMR పత్రం ఇన్విజిలేటర్‌నకు ఇవ్వాలి.

---

**ఈ క్రింది పద్యాన్ని చదివి ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.**

అమితపరాక్రమంబును, రయంబును, లావును గల్గు ఖేచరో
త్తముఁడవు నీవు; నీదయిన దాస్యము వాపికొనంగ నీకుఁ జి
త్తము గలదేని, భూరిభుజదర్పము శక్తియు నేర్పడంగ మా
కమృతముఁ దెచ్చియి' మ్మనిన నవ్విహగేంద్రుఁడు సంతసంబునన్

1. **"అంతులేని పరాక్రమం, వేగం, బలం కలిగిన" అనే భావం వచ్చే పద్యపాదాన్ని గుర్తించండి.** [ ]
   1) ఉత్తముడవు నీవు నీదయినదాస్యము వాపికొనంగ
   2) కమృతము దెచ్చియిమ్మనిన నవ్విహగేంద్రుడు సంతసంబునన్
   3) త్తముగలదేని, భూరి భుజదర్పము శక్తియు నేర్పడంగ
   4) అమిత పరాక్రమంబును, రయంబును, లావును గల్గు

2. **దాస్యము పోవడానికి గరుత్మంతుని నాగులు ఏమి కోరారు ?** [ ]
   1) తమ తల్లిని క్షమాపణ కోరమని
   2) అమృతము తెచ్చియిమ్మని
   3) ఇంద్రుని ఓడించమని
   4) తమతో యుద్ధం చేసిగెలవమని

3. "భూరి భుజదర్పము శక్తియునేర్పడంగ" అనే పాదానికి సమానార్థక వాక్యాన్ని గుర్తించండి. [ ]
   1) గొప్ప భుజబలం, సామర్థ్యం తెలిసేలా
   2) పక్షిరాజు సంతోషాన్ని పొందాడు.
   3) గొప్పపరాక్రమం, వేగం, బలం కలిగేటట్లు
   4) పక్షిరాజువైన నీవు బానిసత్వం పోగొట్టుకో

4. పై పద్యంలో "ఖేచరోత్తముడు, విహగేంద్రుడు" అనే పదాలను ఎవరిని ఉద్దేశిస్తూ వాడాడు ? [ ]
   1) కద్రువ
   2) వినత
   3) నాగులు
   4) గరుత్మంతుడు

5. "చదువది యెంతగల్గిన రసజ్ఞత యించుక చాలకున్న నా" ఈ పాదం తరువాత వచ్చే పద్యపాదాన్ని గుర్తించండి. [ ]
   1) ఘనగుణశాలి లోకహితకార్యము మిక్కిలి భారమైన మే
   2) భూషిత కేశపాశ మృదుపుష్ప సుగంధ జలాభిషేకముల్
   3) చదువు నిరర్థకంబు గుణసంయుతులెవ్వరు మెచ్చ రెచ్చటం
   4) పొదవెడు నుప్పులేక రుచి పుట్టగ నేర్చునటయ్య భాస్కరా !

6. "నందునిం, నలపాకము, చేసిననైన, బదనుగ మంచికూర" పైన పదాలను సరియైన క్రమంలో పద్యపాదంగా ఉన్న దానిని గుర్తించండి. [ ]
   1) బదనుగ మంచికూర నలపాకము చేసిననైన నందునిం
   2) మంచికూర బదనుగ నలపాకము చేసిననైన నిందునిం
   3) నలపాకము చేసిననైన బదునుగ నందునిం మంచికూర
   4) నందునిం బదనుగ మంచికూర నలపాకము చేసిననైన

7. ఒక పద్యానికి భావం రాసేటప్పుడు సంబోధనతో ప్రారంభించాలి. అలాగే "నింపొదవెడు నుప్పులేక రుచి పుట్టగ నేర్చునటయ్య భాస్కరా !" ఈ పద్య పాదానికి భావం ఏ పదంతో ప్రారంభించాలో గుర్తించండి. [ ]
   1) నుప్పులేక
   2) రుచిపుట్టగ
   3) భాస్కరా
   4) నింపొదవెడు

8. ఈ క్రింది గేయ పంక్తులను సరియైన క్రమంలో అమర్చినది గుర్తించండి.
   అ) జగానికంతా సౌఖ్యం నిండగ
   ఆ) పొలాలనన్నీ
   ఇ) ఇలా తలంలో హేమం పిండగ
   ఈ) హలాలదున్నీ [ ]
   1) ఆ, ఇ, ఈ, అ
   2) అ, ఇ, ఆ, ఈ
   3) ఆ, ఈ, ఇ, అ
   4) ఆ, ఇ, అ, ఈ

ఈ క్రింది గజల్‌ను చదివి, 9 నుండి 12 ప్రశ్నలకు జవాబులు గుర్తించండి. (9 - 12)

మబ్బుకు మనసే కరిగితే అది నీరవుతుంది
మనసుకు మబ్బే ముసిరితే కన్నీరవుతుంది
వంకలు డొంకలు కలవని జడిపించకు నేస్తం
జంకని అడుగులు కదిలితే అది దారవుతుంది
ఎడారి దిబ్బలు దున్నితే ఫలమే ముందనకు
ఇసుక గుండెలు పగిలితే అది పైరవుతుంది
మనిషీ మృగమూ ఒకటనే అనుకుంటే వ్యర్థం
మనుషులు పదుగురు కూడితే ఒక ఊరవుతుంది.

9. మబ్బుకు మనసే కరిగితే అది ఎలా మారుతుంది ? [ ]
   1) వాన
   2) మంచు
   3) ఆవిరి
   4) మంచుగడ్డ

10. "మనసుకు మబ్బు ముసరటం" అంటే నీవేమని అర్థం చేసుకున్నావు ? [ ]
   1) సంతోషించడం
   2) బాధపడటం
   3) ఉత్సాహపడటం
   4) ఉరకలు వేయడం

11. ఏదైనా లక్ష్యాన్ని సాధించాలంటే ఎలా సాగాలి ? [ ]
   1) ధైర్యంతో
   2) భయపడుతూ
   3) భయపెడుతూ
   4) అధైర్యంతో

12. పై గేయాన్ని కవి ఎవరిని ఉద్దేశించి రాశాడు ? [ ]
   1) మబ్బును
   2) మనసుని
   3) నేస్తాన్ని
   4) మనుషులను

ఈ క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, 13 నుండి 16 ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.

ఆకొన్న కూడెయమృతము
తా కొంకక నిచ్చువాడె దాత ధరిత్రిన్
సోకోర్చు వాడె మనుజుడు
తేకువ గలవాడె వంశ తిలకుడు సుమతీ !

13. ఆకలిగా ఉన్నప్పుడు ఏది అమృతంగా అనిపిస్తుంది ? [ ]
1) నిద్ర
2) నీరు
3) తేకువ
4) అన్నం

14. 'సోకోర్చువాడు' అంటే నీవేమనుకుంటున్నావు ? [ ]
1) కష్టాలను ఓర్చుకొనేవాడు
2) సుఖాలు పొందేవాడు
3) కష్టాలను ఓర్చుకోలేనివాడు
4) సుఖాలను పొందలేనివాడు

15. 'తాకొంకక నిచ్చువాడెదాత" అంటే [ ]
1) భయపడుతూ ఇచ్చేవాడు దాత
2) సంశయ పడకుండా ఇచ్చేవాడు దాత
3) అసలు ఎవరికీ ఇవ్వనివాడు దాత
4) ఏమవుతుందోనని బాధపడేవాడు దాత

16. ఈ క్రింది వాటిలో సత్యాలు గుర్తించండి.
అ) ఆకలిగా ఉన్నప్పుడు అన్నం అమృతంలా అనిపించదు
ఆ) పిరికివాడు తమవంశంలో తిలకునిగా కీర్తింపబడతాడు
ఇ) ధైర్యవంతుడు తన వంశానికి కీర్తి ప్రతిష్ఠలు చేకూరుస్తాడు
ఈ) అమాయికుడు కష్టాలను ఎదుర్కొంటాడు [ ]
1) అ
2) ఆ
3) ఇ
4) ఈ

**ఈ క్రింది పరిచిత గద్యాన్ని చదివి, 17నుండి 20 ప్రశ్నలకు జవాబులు గుర్తించండి. (17 - 20)**

కొన్ని పరిస్థితులలో కన్ను కొన్ని కొన్ని భ్రమలకు లోనవుతుంది. సినిమా చిత్రాలు కదిలే బొమ్మలు, కదలలేని బొమ్మలను తెరమీద అతివేగంగా ఒకదాని తర్వాత మరొకదాన్ని కదిలించి చూపిస్తారు. అవే చలన చిత్రాలయ్యాయి." అప్పుడు కన్ను తాను చూసిన విషయాలను చెరిపెయ్యలేదు. అలాగే చెవులు అన్ని ధ్వనులనూ వినలేవు. మనిషి వినలేని ధ్వనులను కొన్ని కుక్కలకు వినబడతాయట. వినబడని ధ్వనులను శాస్త్రవేత్తలు అనేక ప్రయోజనాలకు ఉపయోగిస్తున్నారు. చివరకు చర్మం కూడా అనేక భ్రమలకు లోనవుతుంది. చలికాలంలో రాత్రివేళ ఆరుబయట ఉండే కొయ్యబెంచి ఇనుప బెంచి ఒకే ఉష్ణోగ్రతలో ఉంటాయి. అయినా కొయ్యబెంచి తగిలితే చెయ్యి జిల్లుమనదు. ఇనుపబెంచి తగిలితేనే జిల్లు మంటుంది.

17. "కన్ను ఒక్కొక్కసారి భ్రమలకు లోనవుతుంది." ఈ వాక్యాన్ని సమర్థించడానికి సరైన సన్నివేశాన్ని గుర్తించండి. [ ]
   1) చలన చిత్రాలు చూసినప్పుడు
   2) ప్రకృతి అందాలు చూసినప్పుడు
   3) పాఠ్యపుస్తకం చదివినప్పుడు
   4) తరగతి గదిలో బోర్డు చూసినప్పుడు

18. మనుషులు వినలేని ధ్వనులు ఎవరికి ఉపయోగపడుతున్నాయి ? [ ]
   1) కుక్కలకు
   2) శాస్త్రవేత్తలకు
   3) సినిమాలకు
   4) చర్మానికి

19. చలికాలంలో రాత్రివేళ ఆరుబయట ఉన్న ఇనుపబెంచి కొయ్యబెంచికన్నా చల్లగా ఉన్నదని భావించడానికి కారణం ఏమిటి ? [ ]
   1) ధ్వనులు
   2) కదిలే బొమ్మలు
   3) భ్రమ
   4) అనుభవం

20. పైపేరాకు సరైన శీర్షికను గుర్తించండి. [ ]
   1) ధ్వనులు - ప్రయోజనాలు
   2) శాస్త్రవేత్తలు - ప్రయోజనాలు
   3) చలన చిత్రాలు - విచిత్రాలు
   4) జ్ఞానేంద్రియాలు - సహజ లక్షణాలు

ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి,21 నుండి 24ప్రశ్నలకు జవాబులు గుర్తించండి. (21 - 24)

మారేడుమిల్లి, రంపచోడవరం అనగానే రంపవిప్లవాన్ని నడిపిన మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు గుర్తుకు రాకమానడు. ఆయన నడిపిన విప్లవమే భగత్‌సింగ్, తిలక్, సుభాష్ చంద్రబోస్‌వంటి వారికి మార్గదర్శకమైంది. తూర్పుగోదావరి జిల్లాలో నగర జీవితానికి దూరంగా, రంపచోడవరానికి దగ్గరలో వెలసిన గ్రామం మారేడుమిల్లి. అమృతధార, కొండధార వంటి వాగుల గలగలల తావు చిక్కటి నీడను పర్చుకున్న ప్రకృతి అందాలనెలవు అది. కొండగొరె, కస్తూరి జింక వంటి వన్యమృగాలకు నిలయమైన "పాపికొండలు అభయారణ్యం"లోని గ్రామం. మన్యంలో పండిన కాఫీకి గిరాకీ ఎక్కువుండటంతో మారేడుమిల్లిలో కాఫీపంటలను సాగు చేస్తున్నారు. జీవితంలో ఒక్కసారైనా పర్యటిస్తే ఆ అందాలు మన మదిని, హృదిని వీడిపోవు.

21. మారేడుమిల్లి గ్రామం ఏ అభయారణ్యంలో ఉంది ? [ ]
   1) శేషాచలం
   2) నందికొండ
   3) పాపికొండలు
   4) శ్రీశైలం

22. ఈ క్రింది వాటిలో సరియైన వాటిని గుర్తించండి.
   అ) నగర జీవితానికి దగ్గరగా మారేడుమిల్లి గ్రామం ఉంది
   ఆ) నగర జీవితానికి దూరంగా మారేడుమిల్లి గ్రామం ఉంది
   ఇ) రంపచోడవరానికి దగ్గరగా వెలసిన గ్రామం ఇది.
   ఈ) రంపచోడవరానికి దూరంగా వెలసిన గ్రామం ఇది [ ]
   1) అ, ఆ
   2) ఇ, ఈ
   3) ఆ, ఈ
   4) ఆ, ఇ

23. రంప విప్లవాన్ని నడిపింది ఎవరు ? [ ]
   1) భగత్‌సింగ్
   2) తిలక్
   3) సుభాష్ చంద్రబోస్
   4) అల్లూరి సీతారామరాజు

24. "తావు - నెలవు" వంటి వాటిని ప్రాసపదాలు అంటారు. అటువంటి పదాల జంట పై పేరాలో ఉంది గుర్తించండి. [ ]
   1) దూరం - దగ్గర
   2) మది - హృది
   3) గలగలలు - అందాలు
   4) పంట - కొండ

Q. Booklet Code **B**

**వ్యక్తీకరణ - సృజనాత్మకత**

25. "సిద్ధార్థుడిగా జన్మించడానికి పూర్వం బుద్ధుడు కొన్ని వందల జన్మలెత్తాడని బౌద్ధుల నమ్మకం" బుద్ధుడు ఏ యే జన్మలెత్తారని బౌద్ధుల నమ్మకం ? [ ]
1) పక్షిరాజు, మృగరాజు
2) పక్షిరాజు, గజేంద్రుడు
3) గజేంద్రుడు, అమరేంద్రుడు
4) మృగరాజు, గజరాజు

26. రచయిత తాను చూసిన ప్రదేశాన్ని గురించి వర్ణించే రచనను ఏమంటారు ? [ ]
1) తాత్త్వికవ్యాసం
2) జీవిత చరిత్ర
3) ఆత్మకథ
4) యాంత్రారచన

27. కొండల్లో పుట్టి, మలుపులన్నీ తాను తిరుగుతూ, సమతల ప్రదేశానికి చేరి కొన్ని వందల మైళ్ళు (ప్రవహించి) ......... ఈ వాక్యాలు దేనిని ఉద్దేశించి చెప్పబడ్డాయి [ ]
1) వాఘోరానది
2) తపతి నది
3) అజంతా గుహలు
4) అజంతా కుడ్యచిత్రాలు

28. "వ్యూపాయింట్"కి ప్రత్యేకతలను గుర్తించండి.
అ) అజంతా గుహల అందాలు అక్కడి నుండి చూస్తుంటారు
ఆ) మేజర్‌గిల్ అజంతా గుహలను అక్కడి నుండే చూశారు
ఇ) అజంతా చిత్రాలన్నీ అక్కడి నుంచే కనిపిస్తాయి
ఈ) పువ్వుల నెత్తావులు అక్కడే ఆహ్లాదపరుస్తాయి [ ]
1) అ, ఆ
2) ఇ, ఈ
3) అ, ఇ
4) అ, ఈ

29. "క్రిస్టల్ ప్యాలెస్"లో అగ్ని ప్రమాదం సంభవించినపుడు అజంతా చిత్రాలు దగ్ధమయ్యాయి" దగ్ధం కావడమంటే ఏమని అనుకుంటున్నావు ? [ ]
1) కాలిపోవడం
2) చెదలు పట్టడం
3) తడిసిపోవడం
4) జాగ్రత్త చేయబడ్డాయి.

30. ఈ క్రింది వాక్యాలను సంఘటనా క్రమంలో గుర్తించండి.
అ) అయ్యో ! గుడ్డు పగిలి పోయిందిరోయ్
ఆ) వంగినడవరా ! లేకపోతే కొమ్ములు రాసుకొని గుడ్డు కిందపడుతుంది
ఇ) గుడ్డు కిందపడిపోయిందిరోయ్ [ ]
1) అ, ఇ, ఆ
2) ఆ, ఇ, అ
3) ఇ, అ, ఆ
4) ఇ, ఆ, అ

31. ఈ క్రింది వాక్యాలను సంఘటనాక్రమంలో గుర్తించండి.
అ) సీసా పెంకులు ఘళ్ళున చెదిరిపడ్డాయి
ఆ) ఆ ప్రదేశం అంతా అత్తరు సౌరభంతో గుమ్మంది
ఇ) అత్తరు సీసా భళ్ళుమంది [ ]
1) అ, ఆ, ఇ
2) ఇ, ఆ, అ
3) ఇ, అ, ఆ
4) ఆ, ఇ, అ

32. "మీరు పెట్టిన గారెలూ, బూరెలూ, బొబ్బట్లూ, కడుపులో చేరి మీటింగు పెట్టుకున్నాయి". ఈ మాటలు ఎవరు ఎరితో అన్నారు ? [ ]
1) బావ, బావమరిదితో
2) అల్లుడు మామతో
3) అల్లుడు అత్తతో
4) మామ, తన కొడుకుతో

33. "గుశ్వం" నాటికలో తెలివైనదెవరు ? [ ]
1) గుర్రం గుడ్డు తెమ్మన్న గురువుగారు
2) గుర్రం గుడ్డును కొన్న గున్నడు
3) గుర్రం గుడ్డూ, గుర్రం పిల్లపోయిందని ఏడ్చిన చెన్నడు
4) బూడిద గుమ్మడికాయని గుర్రం పిల్ల అని అమ్మిన పెద్ద మనిషి

ఈ క్రింది చిత్రాన్ని చూసి, అడిగిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. ( 34 - 37 )





34. వజీరు అడిగిన ప్రశ్నలకు ఎదుట వ్యక్తి ఏమని సమాధానం చెప్పి ఉంటాడు ? [ ]
   1) నా పేరు షుకురల్లీ ఖాన్
   2) నా పేరు ఠాణేదార్
   3) నా పేరు ఘుకురల్లీ ఖాన్
   4) నా పేరు ఝుకురల్లీ ఖాన్

35. ఖాను తెచ్చిన అత్తరుకు మొదట ప్రసన్నుడైనది ఎవరు ? [ ]
   1) దివాంజీ
   2) శ్రీవత్సవాయి చతుర్భుజ తిమ్మగజపతి
   3) ఠాణేదారు
   4) మహారాజు చదరంగ సహచరులు

36. ఖాను ఎందుకు కుమిలిపోయాడు ? [ ]
   1) అత్తరు సౌరభం పరిమళించనందుకు
   2) మహారాజు స్నేహితులు అగౌరపరిచినందుకు
   3) చిరవాంఛా, దీర్ఘశ్రమ వ్యర్థం అయినందుకు
   4) దివాంజీ అత్తరు తీసుకున్నందుకు

37. "ఎక్కడ మేధస్సు ప్రధానమో అక్కడ అనుభూతి తక్కువౌతుంది. అక్కడ సానుభూతి కూడా ఉండుదు. ఏ జీవితానికి పునాది హృదయమో అది కళాబంధురం అవుతుంది". మేధస్సు ప్రధానమైతే ఏం జరుగుతుంది ? [ ]
   1) జీవితం కళాబంధురమౌతుంది
   2) జీవితానికి హృదయం ప్రధానమౌతుంది
   3) అనుభూతి, సానుభూతి ఉండవు
   4) అనుభూతి మాత్రమే ఎక్కువౌతుంది

ఈ క్రింది వ్యవహార రూపాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. ( 38 - 41 )



38. చిత్రంలో ఉన్న బాలుడు ఏమి కోరుకుంటున్నాడు ? [ ]
   1) తాతయ్య, నానమ్మలతో గడపడానికి
   2) బేబీకేర్ సెంటర్‌కు వెళ్ళడానికి
   3) తల్లీతండ్రి వెంట వెళ్ళడానికి
   4) ఆడుకోవడానికి

39. చిత్రంలో తల్లిదండ్రులు బయటకు వెళ్ళేటప్పుడు తమ పిల్లవాడిని ఎక్కడ ఉంచుతారు ? [ ]
   1) పింకీవాళ్ళ ఇంటి దగ్గర
   2) బేబీకేర్ సెంటర్‌లో
   3) తాతయ్య, నానమ్మల దగ్గర
   4) పక్కింట్లో

40. ఇంట్లో ఉండే తాతయ్యలు, మామ్మలు అంటే పిల్లలు ఎందుకు ఇష్టపడతారు ? [ ]
   1) విసుక్కుంటారు
   2) ఇంట్లో పనులు చేస్తున్నందుకు
   3) మంచి మంచి కథలు చెప్తారు
   4) బాధ్యతగా చూడరు

41. పై కార్టూన్‌లోని కుటుంబం ఏ వ్యవస్థకు చెందినది ? [ ]
   1) సమిష్టి వ్యవస్థ
   2) వ్యష్టివ్యవస్థ
   3) అస్తవ్యస్థ వ్యవస్థ
   4) సృష్టి వ్యవస్థ

ఈ క్రింది పత్రికా ప్రకటన చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. ( 42 - 45 )

పూర్వవిద్యార్థి సమ్మేళనం

శ్రీ రాజా పరిషత్ ఉన్నత పాఠశాల, లక్కవరం; ప॥గో॥ జిల్లా

గౌరవనీయులైన పూర్వ విద్యార్థులారా !

మన పాఠశాల ప్రారంభించి ది : 20-2-2018 నాటికి 50 సం॥లు పూర్తవ్వబోతున్నాయి. ఆ సందర్భంగా పాఠశాలలో స్వర్ణోత్సవ వేడుకలు చేయ సంకల్పించాము. ఆ వేడుకలు ఫలవంతం కావడానికి పూర్వ విద్యార్థులను ఆహ్వానించేందుకు ది : 12-1-2018 జాతీయ యువజన దినోత్సవం రోజున "పూర్వ విద్యార్థి సమ్మేళనం" పాఠశాలలో ఏర్పాటు చేశాము. పూర్వ విద్యార్థులైన మీ చిరునామాల కోసం ఈ ప్రతికా ప్రకటన ఇవ్వడమైనది. పూర్వ విద్యార్థి సమ్మేళనం లోపుగా మీ చిరునామా, చరవాణి సంఖ్య కింది వారికి తెలియజేయగలరు.

ఇట్లు,
కె. గంగాధరరావు
స్వర్ణోత్సవ వేడుక కమిటీ అధ్యక్షులు
ఇంటినెం : 25-12-2017
లక్కవరం

42. పాఠశాల ప్రారంభించి 50 సం॥లు పూర్తయినందుకు ఏ వేడుకలు నిర్వహిస్తున్నారు ? [ ]
1) రజతోత్సవ
2) స్వర్ణోత్సవ
3) ముత్యపు ఉత్సవ
4) ప్లాటినమ్

43. పత్రికా ప్రకటన ఎందుకొరకు ఇవ్వబడింది ? [ ]
1) పూర్వ విద్యార్థుల చిరునామాలకోసం
2) వేడుక కమిటీ అధ్యక్షుని పేరు వెల్లడించేటందుకు
3) విరాళాలు స్వీకరించడానికి
4) జాతీయ యువ జనదినోత్సవ వేడుకల కోసం

44. పూర్వ విద్యార్థి సమ్మేళనం ఎప్పుడు జరుగనుంది ? [ ]
1) 20-02-2018
2) 1-12-2018
3) 12-1-2018
4) 25-12-2017

45. స్వర్ణోత్సవ వేడుక కమిటీ అధ్యక్షుడు వేడుకలు ఫలవంతం కావడానికి ఏం చేద్దామనుకున్నాడు ? [ ]
1) పూర్వ విద్యార్థుల నుండి విరాళాలు సేకరించాలనుకోవడం
2) పూర్వ విద్యార్థులను వేడుకలలో పాల్గొనేటట్లు చేయడం
3) యువ జనదినోత్సవానికి ఆహ్వానించేటందుకు
4) పత్రికా ప్రకటన ద్వారా వేడుకలు ముగించేందుకు

ఈ క్రింది గీతగీసిన పదాలకు సరియైన సమాధానాలు గుర్తించండి.

46. వాస్తవం తెలుసుకొని ప్రవర్తించాలి (అర్థాన్ని గుర్తించండి.) [ ]
1) నిజం 2) వారం
3) అర్థం 4) మాట

47. అందరూ క్షమను కలిగి ఉండాలి (అర్థాన్ని గుర్తించండి.) [ ]
1) ఓదార్పు 2) ఓర్పు
3) కోపం 4) అసహనం

48. దినకరుడు దివ్యతేజోవంతుడు (పర్యాయపదాలు గుర్తించండి.) [ ]
1) సూర్యుడు - చంద్రుడు 2) చంద్రుడు - ఇంద్రుడు
3) తార - నక్షత్రం 4) రవి - సూర్యుడు

49. చేయి చేయి కలిస్తేనే చప్పట్లు (పర్యాయపదాలు గుర్తించండి.) [ ]
1) హస్తము - హసము 2) హస్తము - కరము
3) కరము - హారము 4) కరము - కరణము

50. అంబరము అంటే స్త్రీలకు మక్కువ (నానార్థాలు గుర్తించండి.) [ ]
1) పువ్వు - ఫలము 2) పువ్వు - పుష్పం
3) పువ్వు - నవ్వు 4) ఆకాశం - వస్త్రం

51. సింహం, కోతి మొదలగు వాటిని జంతు ప్రదర్శనశాలలో చూడవచ్చు (నానార్థ పదం గుర్తించండి.) [ ]
1) హరి 2) దంతి
3) మర్కటం 4) అశ్వం

52. ఎప్పటికైనా ధర్మము జయిస్తుంది. (వికృతిని గుర్తించండి.) [ ]
1) ధమ్మము 2) దమ్మము
3) దమము 4) దరము

53. ఈ గోడ చాలా ఎత్తుగా ఉంది. (ప్రకృతి పదం గుర్తించండి.) [ ]
1) కూడలి 2) కట్టడం
3) కుడ్యము 4) కూత

54. రెప్పపాటు లేనివాడు (వ్యుత్పత్తి పదాన్ని గుర్తించండి.) [ ]
1) నిమిషుడు 2) అనిమిషుడు
3) అక్షి 4) మానవుడు

55. పరోపకారం చేయుట గొప్పవారి లక్షణం (సంధిపేరు గుర్తించండి.) [ ]
1) సవర్ణదీర్ఘసంధి 2) ఉత్వసంధి
3) గుణసంధి 4) వృద్ధిసంధి

56. అచ్చుకు ఆమ్రేడితం పరమైతే తరచుగా సంధి అవుతుంది (ఇది ఏ సంధి సూత్రం ?) [ ]
1) ఆమ్రేడిత సంధి 2) ద్విరుక్తటకారసంధి
3) త్రికసంధి 4) గుణసంధి

57. అజంతా స్త్రీలు సౌందర్యఖనులు (విగ్రహవాక్యం గుర్తించండి.) [ ]
1) అజంతా యందలి స్త్రీలు
2) అజంతా యొక్క స్త్రీలు
3) అజంతా మరియు స్త్రీలు
4) అజంతా కొరకు స్త్రీలు

58. సప్తమహర్షులు పూజ్యనీయులు (ఏ సమాసమో గుర్తించండి.) [ ]
1) బహువ్రీహి
2) ద్వంద్వ
3) ద్విగు
4) తత్పురుష

59. ఒకే హల్లు పలుమార్లు ఆవృత్తి అయితే (ఏ అలంకారం గుర్తించండి ?) [ ]
1) లాటానుప్రాస
2) ఛేకానుప్రాస
3) అనుప్రాస
4) వృత్త్యనుప్రాస

60. నెహ్రూగారు అజంతాగుహలను చూశారు (సరైన కర్మణీవాక్యాన్ని గుర్తించండి.) [ ]
1) నెహ్రూగారు అజంతా గుహలను వచ్చి చూశారు
2) నెహ్రూగారిచే అజంతా గుహలు చూడబడ్డాయి
3) నెహ్రూగారు అజంతా గుహలకు వచ్చారు
4) నెహ్రూగారు అజంతా గుహలకు రాలేదు

61. విమల తెలివైనది. విమల అందమైనది (సంయుక్త వాక్యం గుర్తించండి.) [ ]
1) విమల తెలివి, అందము కలది కాదు
2) విమల తెలివి, అందము కలదేనా ?
3) విమల తెలివివైనది మరియు అందమైనది
4) విమల తెలివి, అందము లేనిది

62. మంచి పుస్తకాలు చదివితే అజ్ఞానం తొలగుతుంది.
(ఏ రకమైన వాక్యమో గుర్తించండి.) [ ]
1) క్వార్థం
2) శత్రర్థకం
3) చేదర్థకం
4) తద్ధర్మార్థకం

63. వందనం (ఈ పదంలో ఉన్న గణమేది ?) [ ]
1) 'భ' గణం
2) 'ర' గణం
3) 'త' గణం
4) 'జ' గణం

64. చదువు - మార్గం అర్థవంతమైన సొంతవాక్యం గుర్తించండి. [ ]
1) బాగా చదువుతూ మంచి మార్గంలో నడుస్తాను
2) చదువు మంచిదే
3) బాగా చదవకపోయినా మంచి వస్తుంది
4) మార్గం మంచివే

65. తల్లి - తండ్రి (సరైన సొంతవాక్యం గుర్తించండి.) [ ]
1) లవకుశులకు సీతారాములు తల్లిదండ్రులు
2) పాండవులకు, పాండురాజు, తండ్రి
3) పిల్లలకంటే తల్లిదండ్రులు చిన్నవారు
4) శ్రీకృష్ణుని తల్లిదండ్రులు యశోద

ఈ క్రింది లేఖను చదివి ప్రశ్నలకు జవాబులు గుర్తించండి. (66 - 67)

| | |
|---|---|
| మోర్జంపాడు,<br>ప్రియమిత్రుడు శ్రీకర్‌కు, 13-12-2017<br>శ్రీధర్ రాయునది. ఉభయకుశలోపరి. నేను ఈ మధ్యనే నన్నయ గురించి చదివాను. ఆయన ఆదికవి. కవిత్రయంలో మొదటివాడు. భారత ఇతిహాసాన్ని తెనిగించాడు. భారతంలో $2\frac{1}{2}$ పర్వాలు రాసిన వాగనుశాసనుడు డాయన నువ్వు ఏ కవి గురించైనా చదివితే ఆయన గురించి నాకు ఉత్తరం రాయి. ఇట్లు,<br>నీ మిత్రుడు<br>కె.శ్రీధర్ | కె. శ్రీకర్<br>8వ తరగతి<br>జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల<br>మైసన్నగూడెం<br>గుంటూరు జిల్లా |

66. నన్నయ ఏ విధంగా ప్రసిద్ధి చెందాడు ?
అ) తెలుగులో కవి
ఆ) భారతంలో ఎక్కువ పర్వాలు రాసిన కవిగా
ఇ) కవిత్రయంలో మొదటి కవి
ఈ) భారతాన్ని మొత్తం తెనిగించిన కవి [ ]
1) అ 2) ఆ 3) ఇ 4) ఈ

67. పై లేఖలో నన్నయ బిరుదులున్నాయి. అవేమిటో గుర్తించండి. [ ]
1) ఉభయకుశలోపరి, కవిత్రయం
2) ఆదికవి, కవిత్రయం
3) ఆదికవి, వాగనుశాసనుడు
4) కవిత్రయం, వాగనుశాసనుడు

ఈ క్రింది సంభాషణ చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

వాసవి :- స్నేహితురాలా ! బాగున్నావా ?
మేఘన :- నేను బాగున్నాను మొన్న జరిగిన పాటల పోటీలో పాటపాడావు కదా! అది ఏ పాట?
వాసవి :- అమ్మ గురించి సి.నా.రె రాసిన గజల్ అది
మేఘన :- గజల్ అంటే
వాసవి :- ఇది ఉర్దూ సాహిత్య ప్రక్రియ.
దీంట్లో ఒకే విషయాన్ని చెప్పాలనే నిబంధన ఉండదు.
మేఘన :- ఓహో ! అలాగా ! మళ్ళీ కలుద్దాం ! ఉంటా

68. "సరస భావన, చమత్కారఖేలన, ఇంపూ, కుదింపు" ఏ పక్రియ లక్షణాలు ? [ ]
1) కథ
2) యాత్రారచన
3) ఆత్మకథ
4) గజల్

69. "గజల్" ప్రత్యేక లక్షణం ఏది ? [ ]
1) రెండు పాదాలతో పాట పూర్తి కావడం
2) ఛందో నియమం ఉండటం
3) శ్రుతి, లయలను పాటించకపోవటం
4) ఒకే విషయాన్ని చెప్పాలనే నిర్బంధం ఉండటం

ఈ క్రింది పోస్టర్‌ను చదివి ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. ( 70 - 73 )

తప్పక చూడండి.
సత్యహరిశ్చంద్ర (నాటక ప్రదర్శన)
వేదిక : తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం విజయవాడ
ప్రదర్శన తేది : 13-12-2017 సాయంత్రం 6-00 గం॥లకు

సత్యహరిశ్చంద్రుని వేషంలో కళాకారుడు

సత్యానికి అసలైన రూపం, ప్రపంచంలో పరాక్రమవంతుడు హరిశ్చంద్రుడు. షోడశమహాదాన వినోది. వినయమే అలంకారంగా కలిగినవాడు. వివేకసంపన్నుడు. పుణ్యాత్ముడు అయిన ఆ మహానుభావుని జీవిత చరిత్రను నాటకంగా చూడండి.

టిక్కెట్టు వెల : 50-00రూ॥లు మాత్రమే

నిర్వాహకులు,
సురభినాటక సమాజం,
ఏలూరు.

టిక్కెట్లకై సంప్రదించవల్సిన చిరునామా : K. హరి, కన్వీనర్; తుమ్మలపల్లి కళాక్షేత్రం

70. 'షోడశమహాదానాలు' అనగా [ ]
1) 66 దానాలు
2) 108 దానాలు
3) 116 దానాలు
4) 16 దానాలు

71. సత్యహరిశ్చంద్ర నాటకం ఏ ఊరిలో ప్రదర్శిస్తున్నారు ? [ ]
1) నెల్లూరు
2) ఒంగోలు
3) విజయవాడ
4) రాజమండ్రి

72. హరిశ్చంద్ర నాటకాన్ని ఎవరు నిర్వహిస్తున్నారు ? [ ]
1) యస్.వి. రంగారావు నాటక సమాజం
2) హరిశ్చంద్ర నాటక సమాజం
3) అల్లూరి సీతారాజు నాటక సమాజం
4) సురభి నాటక సమాజం

73. ఈ ప్రదర్శన టికెట్ల కోసం ఎవరిని సంప్రదించవలెను ? [ ]
1) కె. హరి
2) యస్. హరి
3) బి. సురభి
4) డి. హరి

74. "అల రెండు వేల జిహ్వల వానికైనఁ
గొలదె హరిశ్చంద్రు గుణములు వొగడఁ"
'హరిశ్చంద్రుని గుణాలను పొగడటం రెండు వేల నాలుకలుగల ఆదిశేషుని
కైనా అసాధ్యం' అని వశిష్ఠుడు అన్నాడు కదా !
దానికి కారణం ఏమై ఉంటుంది ? [ ]
1) పాముకు నాలిక చీలి ఉండటం
2) హరిశ్చంద్రుడు చాలా ఎక్కువ గుణాలు కలిగి ఉండటం
3) విష్ణుమూర్తికి పాన్పు కావడం
4) కద్రువకు కుమారుడు కావడం

75. నిరుపమ విజ్ఞాననిధి వశిష్ఠుండు
పురుహూతు తోడ నద్భుతముగాఁ బలికె
పై వాక్యంలో పురుహూతుడు అంటే ఎవరు ? [ ]
1) ఇంద్రుడు
2) త్రిశంకుడు
3) సగరుడు
4) వారిజ గర్భుడు

76. మేరువు గ్రుంకినా, మిన్ను వ్రాలినను మాట తప్పడా రాజు
ఈ వాక్యానికి సరైన అర్థాన్ని గుర్తించండి
1) మేరువు కుంగినా, ఆకాశం ఊడిపడ్డా మాట తప్పడు ఆ రాజు
2) మేరువు కుంగి, ఆకాశం వాలినా మాట తప్పుతాడా రాజు
3) మేరువు కుంగినా ఆకాశం వాలకపోయినా మాట తప్పడారాజు
4) మేరువు కుంగితే, ఆకాశం వాలితే మాట తప్పు తాడా రాజు

77. 'సూర్యవంశమనే సముద్రానికి చంద్రుని వంటివాడు". అనే వాక్యాన్ని సూచించే పదాన్ని
గుర్తించండి. [ ]
1) శశివంశ నదీ చంద్రుడు
2) భానువంశ శరధి చంద్రుడు
3) రవివంశపు భానుడు
4) చంద్రవంశ శరధి భానుడు

ఈ క్రింది వార్తను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు గుర్తించండి. (78 - 80)

**మసకబారుతున్న అజంతా అందాలు**

భారతి (పత్రిక) ఔరంగాబాద్, డిసెంబర్ 30, భారతీయ చరిత్ర, సంస్కృతులను ప్రతిబింబించే కట్టడాలెన్నో అజ్ఞానం, నిర్లక్ష్యం వల్లపాడైపోతున్నాయి. వాటికి పరిరక్షించు కోవాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది. భారతీయ జీవితాన్ని, సంస్కృతిని ప్రతిబింబింప చేసే దర్పణాలు అజంతాగుహలు. బౌద్ధజాతక కథల నుంచి, బుద్ధుని కారుణ్యసందేశాల వరకు, అందాలొలుకుతున్న స్త్రీల నుంచి, వివిధ వృత్తులు, వ్యాసంగాల వరకు అజంతా చిత్రాల్లో కనిపిస్తాయి. గతకాలంలో రాజమందిరాలు, రాజుల వేషభాషలు, సైనిక బల నిర్మాణం వంటి విభిన్న అంశాలు అజంతా చిత్రాల్లో చూడవచ్చు. అందువల్ల గుహలను నిర్లక్ష్యం చేయకుండా మన దేశపు వారసత్వ సంపదగా గుర్తించి పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అజంతా చిత్రాలు ఒక విశాల ప్రపంచాన్ని ఆశ, నిరాశలతో రాగ విరాగాలతో, సంతోష విషాదాలతో కళ్ళకు కట్టినట్లు చూపుతున్నాయి.

78. భారతీయ జీవితాన్ని, సంస్కృతిని ప్రతిబింబింపచేసేవి ఏవి ? [ ]

1) బౌద్ధ జాతక కథలు
2) బుద్ధుని కారుణ్య సందేశాలు
3) అజంతా గుహలు
4) వివిధ వృత్తుల వ్యాసంగాలు

79. అజంతా చిత్రాల్లో అధికభాగం ఏ కథలు ఉంటాయి ? [ ]

1) రామాయణ కథలు
2) మహాభారత కథలు
3) భాగవత కథలు
4) బౌద్ధజాతక కథలు

80. "అజంతా చిత్రాలు ఒక విశాల ప్రపంచాన్ని ఆశ నిరాశలతో రాగ విరాగాలతో, సంతోష విషాదాలలో కళ్ళకు కట్టినట్లు చూపుతున్నాయి." ఈ వాక్యంలో "రాగ విరాగాలు" అనేవి వ్యతిరేక పదాల జంట ఉంది కదా ! అలాగే ఈ వాక్యంలో ఉన్న మరో వ్యతిరేక పదాల జంటను గుర్తించండి. [ ]

1) ఆశానిరాశలు
2) కళ్ళు - కట్టు
3) రాగ విషాదాలు
4) విరాగం - విషాదం